# మానవీయ దృక్పథంతో పనిచేసే అధికారి

# శిక్షణా సహాయ కలెక్టర్

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- వరదల సమయంలో అద్భుతమైన పని తీరు
- ఖమ్మం జిల్లాలో అద్భుతమైన సేవలు
- శిక్షణా సహాయ కలెక్టర్ వీడ్కోలు, సన్మాన కార్యక్రమంలో కలెక్టర్






**ఖమ్మం నవభూమిబ్యూరో, మార్చి 22:** విధుల నిర్వహణలో మానవీయ దృక్పథం చూపించే అధికారి శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన శిక్షణా సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ వీడ్కోలు, సన్మానసభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క సివిల్ సర్వెంట్ 9 నెలల నుంచి 12 నెలల వరకు శిక్షణా కలెక్టర్ గా పని చేస్తారని అన్నారు. సివిల్స్ పరీక్షల్లో ఎంపికైన తర్వాత మొదటి రోజు ట్రైనీ కలెక్టర్ గా వచ్చినప్పుడు తనకు చాలా భయం వేసిందని కలెక్టర్ తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. సెప్టెంబర్ నెలలో భారీ వరదల సమయంలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు సరఫరా చేయడంలో ట్రైనీ కలెక్టర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. ట్రైనీ కలెక్టర్ గా మోడల్ అంగన్ వాడి కేంద్రాల ఏర్పాటు, 10 ప్రభుత్వ పాఠశాలల్లో గార్డెనింగ్ ఏర్పాటు, 200 మంది పిల్లలకు ఉపయోగపడేలా కోడింగ్ ల్యాబ్ ఏర్పాటు, లైబ్రరీ నిర్మాణం, మహిళా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో కంప్యూటర్ల శిక్షణ, ఐఐటీ ల్యాబ్ ఏర్పాటు, పిల్లలకు ఐఐటీ శిక్షణ అందించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రజలతో మమేకమయ్యే తీరు, పిల్లలతో మాట్లాడటం చాలా సార్లు గమనించామని, ప్రజలకు సహాయం చేయాలనే దృక్పథం ట్రైనీ కలెక్టర్ లో అధికంగా ఉందని కలెక్టర్ అన్నారు. వాస్తవిక పరిస్థితులను అర్థం చేసుకుంటూ నైపుణ్యతతో నిర్ణయాలు తీసుకోవడం చాలా మంచి లక్షణం అని, ట్రైనీ కలెక్టర్ కు ఇది అధికంగా ఉందని అన్నారు. ఖమ్మం జిల్లా ట్రైనీ కలెక్టర్ గా సంవత్సర కాలంలో అద్భుతమైన సేవలు అందించినందుకు కలెక్టర్ ధన్యవాదాలు తెలియజేశారు. అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది గురించి ఆలోచించి వారికి అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ ఐఏఎస్ శిక్షణలో భాగంగా ట్రైనీ కలెక్టర్ గా విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఇందులో భాగంగా మృణాల్ శ్రేష్ట మన జిల్లాకు వచ్చి ట్రైనీ కలెక్టర్ గా పని చేశారని తెలిపారు. పబ్లిక్ లైఫ్ లో పని చేస్తున్నప్పుడు పాటించాల్సిన విధి, విధానాలు శిక్షణ అధికారిగా మనం నేర్చుకుంటామని అన్నారు. ప్రతి అధికారి నూతన అంశాలను రెగ్యులర్ గా నేర్చుకోవాల్సి ఉంటుందని, అప్పుడే మన కెరీయర్ లో మంచి పురోగతి సాధ్యం అవుతుందని అన్నారు. శిక్షణా కలెక్టర్ గా పని చేస్తున్న సమయంలో ఒక పని అప్పగిస్తే నాణ్యతతో ఆ పనిని మృణాల్ శ్రేష్ట పూర్తి చేశారని అన్నారు. అంగన్వాడీ, స్కూల్స్, ఆసుపత్రులలో శిక్షణ కలెక్టర్ గా తీసుకున్న నూతన నిర్ణయాలు సఫలీకృతం అయ్యాయని అన్నారు.

కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలను అర్థం చేసుకునే విధానం శిక్షణ కలెక్టర్ కు చాలా బాగా ఉందని అన్నారు. ప్రస్తుతం నియమ నిబంధనలతో పాటుగా ప్రజలకు మీరు ఎలా చేయాలో అని ఆలోచన దృక్పథంతో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ట్రైనీ కలెక్టర్ గా చేయడం తన అదృష్టమని అన్నారు. పరిపాలనలో మానవ దృక్పథం ఎలా చూపించాలి, ప్రజలతో ఎలా ఇంటారాక్ట్ కావాలి, ప్రభుత్వ అధికారులు సిబ్బంది నుంచి అవసరమైన పని ఎలా చేయించు కోవాలి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పనకు ఎలా కృషి చేయాలి వంటి అనేక అంశాలను జిల్లా కలెక్టర్, ఖమ్మం ఉన్నతాధికారుల, ప్రభుత్వ సిబ్బంది నుంచి నేర్చుకోవడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో అవసరమైన చోట, బస్ స్టాప్ ల వద్ద ఒక స్త్రీ టీ స్టాల్ ను కూడా ఏర్పాటు చేసి మహిళలకు ఉపాధి కల్పించే అవకాశం జిల్లా కలెక్టర్ సృష్టించారని అన్నారు. కలెక్టరేట్ లో దివ్యాంగులకు ఉచిత భోజన సౌకర్యం కల్పన వంటి కార్యక్రమాలను మానవీయ కోణంతో అమలు చేశారని అన్నారు. జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని యువతకు కెరియర్ గైడెన్స్ అందించే దిశగా వివిధ కార్యక్రమాలను చేపట్టామని, జిల్లా అధికారులు కూడా ఉత్సాహవంతంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు కెరియర్లో మనకు ఉన్న ఆప్షన్స్ పై అవగాహన కల్పించారని అన్నారు.

ఖమ్మం జిల్లాలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నుంచి 40 మంది పిల్లలు ఐఐటి ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందారని, ఈ సంఖ్య భవిష్యత్తులో మరింత పెరుగు తుందని అన్నారు. పిల్లలకు ఆంగ్ల భాష పరిజ్ఞానం పెంచడం కోసం ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనను గైడ్ చేశారని అన్నారు. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా 40 అడుగుల మేర వరద వచ్చిందని, ఆ సమయంలో ఎక్కడా కూడా ఇతరుల మీద ఒత్తిడి పెట్టకుండా రెండు, మూడు రోజులలో సాధారణ పరిస్థితి వచ్చే విధంగా చేశారని అన్నారు. క్రికెట్ క్రీడలో కెప్టెన్ గా ధోని విజయం సాధించినప్పుడు టీం కృషి వల్ల సాధ్యమైందని చెప్పి, ఓటమి చెందినప్పుడు మాత్రం సొంతంగా బాధ్యత తీసుకున్నారని, అదేవిధంగా మన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పనిచేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ మార్గదర్శకాలతో ఖమ్మం జిల్లాలో మొదటి స్కిల్ హబ్ ఆవిష్కృతానికి సిద్ధం చేసుకున్నామని అన్నారు. సమయం ఉన్నప్పుడు మోడల్ అంగన్వాడి కేంద్రం, స్కిల్ హబ్ ను సందర్శించాలని ఆయన అధికారులను కోరారు. టీజీఓ సెక్రటరీ సత్యనారాయణ మాట్లాడుతూ రఘునాధపాలెం మండలంలో ఎన్నికల సమయంలో ఎంసిసి నిర్వహణ పర్యవేక్షణలో కలిసి పనిచేయడం చాలా మంచి అనుభవం అని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో ఓపికతో ఇంటరాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ రఘునాథపాలెం మండలంలో గ్రామ పంచాయతీలు పాలన అంశంలో రెగ్యులర్ గా తనిఖీలు చేసి మంచి పారిశుద్ధ్యం ఉండేలా పర్యవేక్షించారని అన్నారు. అనంతరం శిక్షణ కలెక్టర్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, ఉన్నతాధికారులు సన్మానించారు. ఈ వీడ్కోలు సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కలెక్టరేట్ లోని జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# నవభూమి

జిల్లా అనుబంధం

23 మార్చి ,2025 ఆదివారం పేజిలు:7

www.epaper.navabhoomi.in


# ఎమ్మెల్సీ కవితను కలిసిన లక్కినేని సురేందర్



**టేకులపల్లి మార్చి 22 నవభూమి ప్రతినిధి:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను టిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ అయిన లక్కినేని సురేందర్ శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. గత నెలలో లక్కినేని సురేంద్రపై పలు కేసులు పెట్టడంతో ఆయన ఖమ్మం జైల్లో నెలరోజుల పాటు గడిపారు. కాగా సురేందర్ జైల్లో ఉన్న కాలంలో ఎమ్మెల్సీ కవిత ఖమ్మం జైలుకు వెళ్లి స్వయంగా లక్కినేని సురేందర్ ని కలిసి పరామర్శించారు. భయపడాల్సిన పనిలేదని, కేసులకు వెనకాడాల్సిన అవసరం లేదని కవిత జైలు వద్ద సురేందర్ కు ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదనంతర కాలంలో బైలు మంజూరై సురేందర్ జైలు నుంచి బయటికి వచ్చారు. ఈ క్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, పార్టీ నాయకులతో కలిసి సురేందర్ హైదరాబాదులో కవితను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారివెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, మాలోత్ ఫుల్ సింగ్, కుమ్మరి కిరణ్ కుమార్, ఇస్లావత్ బాలు, సురేష, రవి, శంకరాచారి అన్నారు.

# బూర్గంపాడులో పట్టుబడ్డ నిషేధిత గంజాయి




**బూర్గంపాడు మార్చి 22 నవభూమి:** వాహన తనిఖీల్లో బెలానో కారులో పట్టుబడ్డ గంజాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో గంజాయి సరఫరా చేస్తున్న బెలూన్ కార్ కలకలం రేపింది. బుగ్గంపాడు గ్రామ శివారు సమ్మక్క సారక్క గద్దెల వద్ద ఎస్సై ఈ రాజేష్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా అనుమాన స్పదంగా కనపడిన తెల్లని బెలూన్ కారును వెంబడించి పట్టుకోగా ఆ కారులో నిషేధిత గంజాయి 121.41 కేజీ పట్టుబడినట్టు పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు60 లక్షలు ఉంటుందని అన్నారు. గంజాయితో పట్టుబడిన వాంకుడు సాయికుమార్ తండ్రి బాబు (లేటు ) 30 సంవత్సరాల లంబాడా, కారు డ్రైవర్ కార్ నెంబర్ టీఎస్ 08 జె క్యు 2960 రూరల్ రాజీవ్ నగర్ కాలనీ, సారపాక బూర్గంపాడు మండలం, పట్టుబడిన మరో వ్యక్తి పెడముత్యం వంశీ అలియాస్ బంటు తండ్రి అశోక్ వయస్సు 24 సం" కులం మాల వృత్తి ఐటిసి క్యాజువల్ నివాసం పోలిపాక గ్రామం కూనవరం మండలం (ఏ.ఎస్. ఆర్ )జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ). పారిపోయిన ముద్దాయిలు ఎస్.కె మున్వార్, రమేష్ అలియాస్ రమ్మీ, కత్వాల సురేష్,జగదీష్ అలియాస్ జగ్గు, స్వరూప్, పడవ నడిపే ఎల్లాజీ, వాంకుడోత్ సురేష్ రూరల్ లాలు తండా, బొమ్మనపల్లి టేకులపల్లి మండలం ప్రస్తుత నివాసం సోలాపూర్ ఇరువురు పలుమార్లు గంజాయిలో పట్టు బడిన వారే అని అన్నారు. ఈ యొక్క గంజాయిని అమ్మిన వ్యక్తి కలిమెలకు చెందిన బీమాగా తెలిపారు. పట్టుబడిన గంజాయి రవాణా రూటు మార్చి పోలిపాక నుండి బోటు సహాయంతో ఇంజరంకు చేర్చి అక్కడి నుంచి బెలానో కారులో బూర్గంపాడు మీదుగా తరలించేందుకు ప్రయత్నం చేయగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్న బూర్గంపాడు పోలీసులకు పట్టుబడ్డట్టు విలేకరుల సమావేశంలో డీఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు



# భారతదేశం గొప్ప మేధావులను కోల్పోయింది

**పివైయల్, పిడిఎస్‌యు**



**గుండాల మార్చి 22 నవభూమి:** భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 94వ వర్ధంతి సభల పోస్టర్లను గుండాల మండల కేంద్రంలో పి డి ఎస్ యు-పివైఎల్ కార్యకర్తల ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వేయటం జరిగింది. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి పూణే మంగయ్య, పి డి యస్ యు.జిల్లా సహాయ కార్యదర్శి భానోత నరేందర్ లు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో అనేకమంది ఉద్యమకారులు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఉందన్నారు. భగత్ సింగ్ అతి చిన్న వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ఆలోచించిన గొప్ప మేధావి అని వారన్నారు. 22 సంవత్సరాల వయసులోనే భారతదేశంలో జరిగిన జలియన్వాలాబాగ్ ఘటనను చూసి చలించిపోయాడని, ఆనాడు ఆంగ్లేయులు లాలా లజపతిరాయ్ లాంటి గొప్ప నాయకులను లాటి ఛార్జ్ చేసి చంపినప్పుడు నెల రోజుల్లోనే ప్రతీకారం తీర్చుకుంటానని సాండర్స్ అనే పోలీస్ అధికారిని కాల్చి చంపి భారతీయులకు మనోధైర్యాన్ని కనిపించిన గొప్ప నాయకుడు అన్నారు. అలాగే ఆంగ్లేయులు భారతీయ ఉద్యమకారులను అణిచివేయడానికి అనేక నల్ల చట్టాలను ఢిల్లీ పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పుడు, వాటిని రద్దు చేయాలని పొగ బాంబులు విసిరి కళ్ళు తెరిపించిన మహా మేధావి అని వారన్నారు. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవులను బ్రిటీష్ వారు 1931 మార్చి 23న ఉరి తీశారని వారి మరణము ఆంగ్లేయులను భారతదేశము నుండి తరిమికొట్టే విధంగా ఉత్సాహభరితులను చేసిందని వారన్నారు. రేపు జరిగే భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల 94వ వర్ధంతిని గుండాల మండలంలోని ప్రతి పల్లెల్లో విస్తృతంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై యల్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి సనప సుగుణ రావు, గుండాల మండలం అధ్యక్షులు శ్రావణ్ నరేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు పరిశీలన

**ఖమ్మం(క్రైం), నవభూమి, మార్చి 22:** జిల్లా కేంద్రంలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తును అడిషనల్ డీసీపీలా అండ్ ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 97 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలులో వున్న నేపథ్యంలో కేంద్రాల పరిసరాలలో ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాపులు ఆయా సమయాలలో మూసివేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్‌లను ఆదేశించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించకుండా పోలీస్ పెట్రోలింగ్, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ వుండాలన్నారు





# రియల్ ఎస్టేట్ మాఫియా జోరు

- **అధికారుల అనుమతులు నిల్**
- **వెంచర్లలలో మొదలైన అక్రమ కట్టడాలు**





**రుద్రంపూర్ మార్చి 22 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో అనుమతులతో మాకేంటి అంటూ రెచ్చిపోతున్న రియల్ మాఫియా. చుంచుపల్లి మండలంలో అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఊపందుకున్న రియల్ ఎస్టేట్ వ్యాపారం. అధికారుల అందడంలు ఉన్నాయా అంటున్న ప్రజలు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం చుంచుపల్లి తండ గ్రామ పంచాయతీలో అక్రమ వెంచర్లు వేసి అమాయకుల జేబులు కాళీ చేస్తున్నారు. చుంచుపల్లి మండలంలో అనేక అక్రమ వెంచర్లు, అక్రమ నిర్మాణాలు ఊపొందుకున్నాయి. అనుమతులతో మాకేంటి, మాకు నచ్చింది మేము చేసుకుంటాం అన్న రీతిలో చెలరేగిపోతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు. ఇంత తతంగం జరుగుతున్నా అధికారులకు తెలవకుండా ఉంటుందా అని సందేహం వెలలిబుచ్చుతున్న ప్రజలు. వ్యవసాయ భూములలో ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పంట పొలాలను చదును చేసి ప్లాట్లుగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని జోరుగా కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ పరిధిలో గతంలో ఐటిఐ భవన నిర్మాణం జరిగింది. దానికి సంబంధించిన ప్రభుత్వ స్థలాన్ని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేశారని ఆరోపణలు ఉన్నాయి. గిరిజన ప్రాంతంలో కొనుగోలు చేసిన వారే అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి అందరూ గమనిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ గిరిజనులే రియల్ ఎస్టేట్ వ్యాపారాలు కొనసాగిస్తూ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. చుంచుపల్లి మండలంలో ఎక్కడ చూసినా భూ తగాదాలతో నిత్యము పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూనే ఉంటారు. దానికి కారణం ఇటువంటి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు. ఎవరికి నచ్చిన విధముగా వాళ్లు ప్లాట్లుగా చేసి అమ్ముకుంటారు. తర్వాత కొన్నవాళ్లు అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భాలు ఎన్నో ఈ మండలంలో జరుగుతున్నాయి. అమాయక ప్రజలను మోసం చేస్తూ అనుమతులు లేని వెంచర్లు వేస్తున్న వ్యాపారస్తులపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు. ఫ్లాట్లు కొనడానికి ఎన్నో మాయమాటలు చెప్పి అమాయకులకు అమ్ముతున్నారు. కొన్నవారి పరిస్థితి అధోగతి పాలు అవుతూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగడం జరుగుతుంది. అధికారులు ఈ అక్రమ వెంచర్లను వేసే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ట్రాఫిక్ పోలీస్ స్పెషల్ డ్రైవ్

- **బుల్లెట్ వాహనాల మోడిఫైడ్ సైలెన్సర్లను తొలగింపు**
- **నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు**





**ఖమ్మం, క్రైం, నవభూమి మార్చి 22:** మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి, రోడ్లపై వింత శబ్దాలు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా శనివారం 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని తెలిపారు.ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు. ఎస్సై రవి, సాగర్ ఈడ్రైవ్ లో ఆయన వెంట ఉన్నారు

# ఏదులాపురం మున్సిపాలిటీకి సంపూర్ణ రూపం తీసుకొద్దాం

- **ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలి**
- **బాలారిష్టాల నుంచి గట్టెక్కిద్దాం**
- **ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తాం**
- **విలేకరుల సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి**





**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 22:** ప్రజల సహకారంతో అదికారులు, సిబ్బందితో కలిసి ఏదులాపురం మున్సిపాలిటీని అభివృద్ధిలో ముందంజలో నిలిపి సంపూర్ణ రూపం తీసుకొద్దామని ఏదులాపురం కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండాలో గల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు అందుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇప్పటికే డెత్, బర్త్ లకు సంబంధించిన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయని, ఒకటి రెండు రోజుల్లో ఇండ్లకు సంబంధించిన సమాచారం పోర్టల్ లోకి వస్తుందని తెలిపారు. దానికి అనుగుణంగా ఇండ్ల పర్మిషన్లు ఇవ్వడం ప్రారంభిస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని సిబ్బందికి శిక్షణ ఇచ్చుకుంటూ మున్సిపల్ పరిపాలన అందేలా విధివిధానాలు అమలు పరుస్తామన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద అధికారుల ఫోన్ నెంబర్లు ఫ్లెక్సీలపై అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రధానంగా తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్టు తెలిపారు. అలాగే శానిటేషన్, లైటింగ్ పై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని వివరించారు. సంబంధిత అధికారులు విధి నిర్వహణలో బిజీగా ఉండి స్పందించకపోయినా... పెద్దతంలోని తన కార్యాలయం వద్దకు సమస్యలు తిలియజేయవచ్చని ప్రజలకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నేతల సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నికల్లో త్రిముఖ పోటీ





ఇల్లెందు మార్చి 22 నవభూమి ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాలనుసారం ఇల్లందు కోర్టు నందు 2025-26 సంవత్సరానికి గాను న్యాయవాదుల ఎన్నికలకు నామినేషన్లు దాఖలైనవి. ముఖ్యంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి త్రిముఖ పోటీ నెలకొన్నది. అధ్యక్ష పదవికి నామినేషన్లు వేసిన వారిలో బి. రవికుమార్ నాయక్, కాంపల్లి ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్ రేసులో ఉన్నారు. ప్రధాన కార్యదర్శి పోటీకి కీర్తి కార్తిక్, సువర్ణపాక సత్యనారాయణ దొర, నామినేషన్లు దాఖలు చేసి రేసులో ఉన్నారు. కోశాధికారికి పోటీకి మూడు వినోద్, సపవత్ బన్సీలాల్, నామినేషన్లు వేసి రేసులో ఉన్నారు. వీరి భవితవ్యం ఈనెల 27న జరగబోయే బార్ ఎన్నికల్లో తేలనుంది. ఉపాధ్యక్షుడిగా ఎస్. కే. యండి కాసిం, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. నవీన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో మొత్తం 50 మంది లాయర్లు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. ఎన్నికల అధికారులుగా సీనియర్ న్యాయవాదులు ఎన్. చెన్నకేశవరావు, దంతాల ఆనంద్ వ్యవహరిస్తున్నారు


# ప్రశాంతంగా 2వ రోజు 10వ తరగతి పరీక్షలు: ఎంఈఓ



ఎరుపాలెం, నవభూమి, మార్చి 22 : పదవ తరగతి రెండవ రోజు హిందీ పరీక్ష శనివారం మండలంలోని మూడు పరీక్ష లు కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ మురళీమోహన్రావు తెలిపారు. మండలంలో మొత్తం 466 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 170 మంది విద్యార్థులకుగాను 170 మంది హాజరయ్యారు. ఎర్రుపాలెం గురుకుల పాఠశాలనందు 151 మంది విద్యార్థులకు గాను 151మంది విద్యార్థులు హాజర య్యారు.బనిగళ్ళపాడు పరీక్ష కేంద్రం నందు 145 మంది విద్యార్థులకు 145 మంది విద్యార్థులు హాజరయ్యారు.ఏ ఒక్క విద్యార్థి గైరుహాజరు కాలేదని 100% హాజరయ్యారని తెలిపారు. ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు జరగలేదని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి మురళీమోహన్ రావు తెలియజేశారు

# టీకా నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వాక్సిన్ మేనేజర్

ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 22: జిల్లా వాక్సిన్ మేనేజర్ సి హెచ్ వెంకట రమణ శనివారం బనిగండ్లపాడు టీకా నిల్వ కేంద్రాన్ని తనిఖీ చేశారు.టీకాల ఉష్ణోగ్రత, వి వి ఎమ్ స్థితి,ఓపెన్ వైల్ పాలసీ,రికార్డు లను పరిశీలించి సిబ్బందికి తగు సూచన లు సలహాలు చేశారు.సిబ్బంది నూరు శాతం టీకా లక్ష్యం సాధించాలని,ప్రతి టీకాను ఆన్ లైన్ నమోదు చేయాలని ఈవిఐఎన్ యుడబ్ల్యుఐఎన్ నూరు శాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, సిహెచ్ఓ కాంతమ్మ,నర్సింగ్ ఆఫీసర్ రోజా, నూర్జహాన్,తదితర సిబ్బంది పాల్గొన్నారు



# స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమావేశం

■ ఆర్డీవో దామోదర్ రావు



భద్రాచలం మార్చి 22 నవభూమి ప్రతినిధి: వచ్చేనెల 6, 7వ తేదీలలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం పట్టాభిషేకం మహోత్సవాలకు వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడానికి స్వచ్ఛంద సంస్థలు అధికారులతో సహకరించాలని భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు అన్నారు. శనివారం నాడు సాయంత్రం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో భద్రాచలంలో స్వచ్ఛంద సంస్థలు, అధికారులతో భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ముదురుతున్నందున భక్తులు ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా స్వామివారి కళ్యాణం తిలకించడానికి తప్పకుండా కుటుంబ సభ్యులతో వస్తారని అందుకు ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు స్వచ్ఛమైన మంచినీరు మజ్జిగ పాకెట్లు సరఫరా చేస్తున్నారని అందుకు స్వచ్ఛంద సంస్థలు మీరు ఈ అధికారులకు సహకరించి మీ సంస్థ ద్వారా వాటర్ పాకెట్లు మజ్జిగ పాకెట్లు భక్తులందరికీ అందే విధంగా చూడాలని ఏ ఒక్క భక్తుడు అసౌకర్యాన్ని గురికాకుండా చూడవలసిన బాధ్యత మన పైన ఉన్నందున ఎక్కువ శాతం మీ స్వచ్ఛంద సంస్థ ద్వారా వాలంటీర్స్ ని నియమించి అందరికీ మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన అన్నారు. భక్తులు కళ్యాణం తిలకించేటప్పుడు తప్పనిసరిగా సెక్టార్లలో కూడా మంచినీరు మజ్జిగ ప్యాకెట్లు అందేలా సంబంధిత స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. మజ్జిగ ప్యాకెట్లు మంచినీరు సరఫరా చేసే వాలంటీర్లకు ప్రతి సెక్టార్ కు వెళ్లడానికి గుర్తింపు కార్డులు అందిస్తామని, దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ భక్తులకు మన ఇంటి మనుసులు లెక్క భావించి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్, విజయలక్ష్మి, దామోదర్ రావు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి విద్యార్థుల పారిశ్రామిక సందర్శన



సత్తుపల్లి, నవభూమి, మార్చి 22 : మండల పరిధిలోని గంగారంలో ఉన్న సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థినీ, విద్యార్థులు పారిశ్రామిక శిక్షణ కార్యక్రమంలో శనివారం శ్రీ సర్వారాయ సుగర్స్ లిమిటెడ్ బాటిలింగ్ యూనిట్ ను సందర్శించారు. సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఊటుకూరు శేషరత్న కుమారి మాట్లాడుతూ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా విద్యార్థినీ, విద్యార్థులు సబ్జెక్టులలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి పారిశ్రామిక సందర్శనలు విద్యార్థులకు చాలా అవసరమన్నారు. కళాశాల ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి కె.రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ డిగ్రీని అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థుల కెరీర్ లో పారిశ్రామిక సందర్శనకు ప్రాముఖ్యత ఉందన్నారు. కళాశాల పాఠ్యాంశాల్లో భాగంగా ఈ టూర్ ను పరిగణిస్తారన్నారు. ప్రధానంగా ఇంజనీరింగ్ కోర్సులు చదివే వారికి ప్రాక్టికల్స్ ఎంతో అవసరమన్నారు. పారిశ్రామిక సందర్శన యొక్క లక్ష్యాలు విద్యార్థినీ, విద్యార్థులకు పరిశ్రమల పనితీరుపై అవగాహన కలుగుతుందన్నారు. కంపెనీల అంతర్గత పని గురించి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వృత్తిపరమైన తెలివితేటలను పెంచుకునేందుకు టెస్ట్ బుక్ యొక్క పరిజ్ఞానం సరిపోదన్నారు. విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు ఆచరణాత్మక దృక్పథాన్ని అందిస్తాయన్నారు. ఇది కళాశాలలో బోధించబడే సైదాంతిక జ్ఞానానికి ఉపయుక్త మౌతుందన్నారు. ప్రస్తుత పారిశ్రామిక సందర్శన బోధన ద్వారా తెలుసుకున్న విజ్ఞానాన్ని మెరుగుపరుచు కోవచ్చన్నారు. పరిశ్రమలలో జరిగే వస్తు ఉత్పత్తి అంశాలను నేరుగా చూసి నేర్చుకో వచ్చున్నారు. పారిశ్రామిక వాతావరణంపై అవగాహన పెరుగుతుందన్నారు. పారిశ్రామిక టూర్ వలన అద్భుతమైన అవకాశాలు అందిస్తాయన్నారు. వస్తు తయారీ, సేవలు మార్కెటింగ్ వంటి వివిధ రంగాలలో విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు. క్రియాత్మక అవకాశాలను అందించే లక్ష్యంతో కళాశాల యాజమాన్యం విద్యార్థినీ,విద్యార్థులకు పారిశ్రామిక సందర్శనలు ఏర్పాటు చేస్తాయన్నారు. పారిశ్రామిక సందర్శన బోధన యొక్క వ్యూహాత్మక పద్ధతుల్లో ఒకటిగా పరిగణించ బడుతుందన్నారు. పద్ధతులు, ఉపాధి అవకాశాలు ఆచరణాత్మకం గా తెలుసు కోవడానికి వీలు కలుగుతుందన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు పరిశ్రమలలో ఆధునిక పారిశ్రామిక ఆటోమేషన్ యొక్క పని విధానాన్ని ప్రత్యక్షంగా చూసి నేర్చుకో వచ్చున్నారు. భవిష్యత్తులో కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు పొందుటకు సరైన అవగాహన ఏర్పడుతుందన్నారు. ఆధునిక పారిశ్రామిక ఆటోమేషన్ రంగం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రత్యక్షంగా చూసి తెలుసుకోవచ్చున్నారు. పారిశ్రామిక సందర్శన వల్ల విద్యార్థులు ఆ కంపెనీల్లో మంచి సంబంధాన్ని ఏర్పరచుకోవడానికి సహాయ పడుతుందన్నారు. భవిష్యత్తులో మంచి ఉద్యోగాన్ని పొందేందుకు కంపెనీల ద్వారా జ్ఞానాన్ని పొందవచ్చన్నారు. విద్యార్థులు పారిశ్రామిక సందర్శించిన తర్వాత ఉద్యోగం పొందడానికి ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 22న ఐక్యరాజ్యసమితి నిర్వహిస్తుందన్నారు. త్రాగు, సాగునీటి ప్రాముఖ్యత ను తెలియజేస్తుందన్నారు.నీటి వనరుల నిర్వహణ కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని వివరించారు. భవిష్యత్తు తరాలకు నీటిని అందించాలంటే మనము పొదుపుగా వాడాలన్నారు. భవిష్యత్ తరాలకు నీటిని అందిస్తేనే వారి భవిష్యత్తు బాగుంటుందన్నారు. నీటి విలువను గుర్తించి భూగర్భ జలాలను అవసరమైన మేరకే వినియోగించాలన్నారు. నీటిని భవిష్యత్ తరాలకు అందించాలంటే ఒడిసిపట్టాలని భూమి మీద జీవరాశుల న్నిటికీ ఇది ఎంతగానో అవసరమని తెలియజేసారు.

# ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు చేస్తున్న జర్నలిస్టులకు మద్దతు తెలిపిన మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్



రుద్రంపూర్ మార్చి 22 నవభూమి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం లోని గంగా హుస్సేన్ బస్తీలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాల మహానాడు అధ్యక్షులు పూల. రవీందర్ సందర్శించి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విలేకరులకు మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ రిలే నిరాహార దీక్షలు ఉద్దేశించి మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్ మాట్లాడుతూ విలేకరులు అంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులని ప్రభుత్వాలు నిలబడాలన్న సింహభాగం వారిదేనని వారి గౌరవాన్ని అగవరపరచవద్దని జర్నలిస్టులందరూ బడుగు బలహీన వర్గాల వారిని గౌరవంగా బతకడానికి తగిన స్థలం జిల్లా కేంద్రంలో వారికి కేటాయించి ఇల్లులు కూడా నిర్మించి వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. వారి న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో విలేకరులు చేసేటువంటి ఎటువంటి ఉద్యమానికి అయినా మాల మహానాడు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విలేకరులు మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ రావు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## జిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ వితరణతో బోర్లు ఏర్పాటు



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 22 :** మండలపరిధిలోని మీనవోలుగ్రామంలో ఖమ్మం పట్టణానికి చెందిన జిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ వితరణతో ఏర్పాటు చేసిన బోరింగ్ పంపులను శనివారం స్థానిక ఎస్సై వెంకటేష్ గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సై వెంకటేష్ హాజరయ్యారు. ప్రజలునీటిని వృధాచేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచించారు.ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైనదని అన్నారు.ఎస్సీ కాలనీలో ఒక బోరు, బీసీ కాలనీలో ఒక బోరు ఏర్పాటుచేసిన జిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలోమధిరవ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేమీరెడ్డిఅనురాధ,రామి శెట్టి స్టాలిన్,షేక్ ఇస్మాయిల్, కుడుముల మధుసూదన్ రెడ్డి, కుడుముల మల్లికార్జున రెడ్డి,షేక్ జానీభాష, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## నేడు ఏదులాపురం మున్సిపాలిటీలో మంత్రి పొంగులేటి పర్యటన



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 22:** ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారని మంత్రి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 గంటలకు గుర్రాలపాడు, 11 గంటలకు వెంకటగిరి, 11:30 కు గుదిమళ్ళ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధి బీటీ రోడ్ల నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ప్రజలు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, వివిధ కార్పోరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే జైలుకే: ఎస్సై



**అన్నపురెడ్డిపల్లి మార్చి 22 నవభూమి:** శనివారం నుండి ఐపీఎల్ క్రికెట్ ప్రారంభమైన సందర్భంగా చాలామంది యువకులు ఈజీగా డబ్బు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతున్నారని, అలాంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అన్నపురెడ్డిపల్లి మండల ఎస్సై చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్ తో ఆర్థికంగా దెబ్బతిని ఆత్మహత్య చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, కాబట్టి యువత వీటికి దూరంగా ఉండాలని కోరారు. ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. వినోదం కోసం ఆడే ఆటను వినోదంగానే చూడాలన్నారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే డయల్ 100 గానీ, స్టేషన్ నెంబర్ 8712682045 గానీ సమాచారం ఇవ్వాలని కోరారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీలు చేపట్టిన సిఐ

**రామకృష్ణాపూర్- నవభూమి-** పట్టణంలోని స్థానిక అల్ఫోన్సా, తవక్కల్ పాఠశాలల పరీక్షా కేంద్రాలను శనివారం మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి తనిఖీలు చేపట్టారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడం జరిగిందని సిఐ తెలిపారు.

# విప్లవాత్మక మార్పుకి శక్తివంతమైన చిహ్నాం భగత్ సింగ్

- భగత్ సింగ్ జీవితం ఒక ఉత్తమ పోరాటం
- పివైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ





**అశ్వారావుపేట మార్చి 22 నవభూమి:** స్వతంత్ర సమరానికి,విప్లవాత్మక మార్పుకి ఒక శక్తివంతమైన చిహ్నాం భగత్ సింగ్ అని కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ అన్నారు. శనివారం అశ్వారావుపేట లో భగత్ సింగ్ 94వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. ఈ సభ ప్రగతిశీల యువజన సంఘ మండల అధ్యక్షులు కుంజ అర్జున్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు, జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ... స్వాతంత్ర్య ఉద్యమాలు భగత్ సింగ్, ఆయన సహచరుల స్వచ్ఛమైన పాత్ర అని, సర్వభౌమధికారం కోసం, లౌకికవాదం, సోషలిజం కోసం వారు పడ్డ తపన ఈ బలహీనతలను చిన్నవి చేస్తాయి అని, సమకాలీన భారతదేశానికి భగత్ సింగ్ ఒక ప్రత్యేకమైన ప్రధాన్యాతను కలిగివున్నాడు. దేశం మీద, ప్రపంచం మీద సామ్రాజ్యవాద దుందుడుకు పోకడాలు పెచ్చరిల్లుతున్నా,సామ్రాజ్యవాదపు దృష్టి ప్రపంచీకరణ విధానాలు లక్షలాది మంది కార్మికులు, రైతులు,వ్యవసాయ కార్మికులు, మధ్యతరగతి ప్రజలను లక్ష్యంగా చేసుకున్నాయి. నయా వలసవాదంతో దేశ ఆర్థిక,రాజకీయ సర్వభౌమాధికారం కూడా ప్రమాదంలో పడ్డాయి అని,అన్ని రకాల మతతత్వ, ఉగ్రవాద శక్తులు దేశ ఐక్యతను, సమగ్రతను పేల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నాయి అని, ఒక దోపిడీ స్వరూపం మారి మరో దోపిడి స్వరూపం వచ్చినట్లయితే ఇటువంటి పరిణామాలు తప్పక ముందుకొస్తాయని భగత్ సింగ్ ముందే హెచ్చరించాడు అని మాట్లాడారు. భగత్ సింగ్ ఆయన సహచరులు జీవితం, కృషిలో నాలుగు అసాధారణ అంశాలు ఉన్నాయని అవి సామ్రాజ్యవాదం పై రాజీపడకపోవడం, మతతత్వాన్ని కులతత్వాన్ని తూదికంటా వ్యతిరేకించడం, బూర్జువాలు,భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించడం, సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల, సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగి ఉండటం.ఈ విలువైన నాలుగు అసాధారణ అంశాలు కలిగి ఉన్నరనీ.భగత్ సింగ్ తన 24 వ ఏటనే దేశం కోసం జీవితాన్ని బలిదానంగావించాడు. దేశభక్తికి, త్యాగానికి లౌకిక విలువలకు, ఉత్తమ ఆదర్శాలకు ప్రతీకగా నిలిచాడు. నేటి మన యువతరానికి స్ఫూర్తిదాయకమైన మార్గదర్శకునిగా నిలిచే విశిష్ట వ్యక్తిత్వం భగత్ సింగ్ ది. భగత్ సింగ్ రాజకీయ జీవితం సుమారు ఏడు సంవత్సరాలు కానీ తను ఉరికంభమెక్కి ఆత్మబలిదానం గావించే నాటికి దేశమంతా బాగా ఎరిగిన గాంధీ అంత పేరు ఉన్నది భగత్ సింగ్ కే,అత్యంత స్పష్టంగా స్వాతంత్రం అంటే కార్మిక... కర్షక రాజ్యాంగా ఒక వ్యక్తిని మరో వ్యక్తి దోపిడి చేసే అవకాశం లేని సోషలిజం, లక్ష్యంగా ఉద్యమించాలని, అది విప్లవాత్మమైన మార్పుగా ఉండాలని బలంగా ఒక శ్రామిక వర్గ ప్రత్యనేమయాన్ని దేశముందు నిలిపిన క్రాంతికారుడు భగత్ సింగ్, నవ జవాన్ భారత సభ ప్రధాన కార్యదర్శిగా విప్లవ ఆశయాన్ని, సామ్రాజవాద వ్యతిరేక దేశభక్తి చైతన్యాన్ని ప్రజల్లోకి ప్రత్యేకించి యువకులలో విస్తరించే విధంగా తీవ్రంగా కృషి చేశాడు.సిక్కుల గురుద్వారాలపై మహంతులనే పూజారి వర్గపు ఆధిపత్యానికి నిరసనగా ప్రజాస్వామికంగా ఎంపిక చేయబడిన కమిటీలు ఉండాలనే ఉద్యమానికి,బబ్బర్ కలస, అండదండలిచ్చి, సమకాలిన సాంఘిక సంస్కరణ ఉద్యమానికి భగత్ సింగ్ సాహసోపేతంగా ముందుకొచ్చి సహాయ సహకారాలు అందించాడు.తనకంటే ముందు విప్లవకార్లుగా కృషిచేసిన గద్దర్ వీరుల నుండి లౌకిక వాదం,త్యాగ నిజాయితీని ఆయన అలవర్చుకున్నాడు.తన తొలి ఉద్యమ నిర్మాణ రూప మైన హిందుస్థాన్ రిపబ్లికాన్ అసోసియేషన్.తనను తాను మెరుగుపరుచుకుంటూ. టెర్రరిజం నుండి మార్క్సిజం దాకా ఎదిగాడు.హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లి కన్ అసోసియేషన్ గా తమ సంస్థ పేరును రూపొందించాడు.భగత్ సింగ్ రాజకీయ రంగ ప్రవేశం చేయడానికి ముందు అన్ని రకాల స్వతంత్ర ఉద్యమకారులకు వందేమాతరం ఒక నినాదం,తిలక్ ఇచ్చిన స్వాతంత్రం నా జన్మ హక్కు,అన్న నినాదం యొక్క ప్రాముఖ్యత మనకు అర్థమవుతుంది.

విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ప్రాచుర్యంలోకి తేవడానికి ముందు నవ జవాన్ భారత సభ వారి నినాదం. హిందుస్థాన్ జిందాబాద్.తర్వాత కాలంలో సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన జై హింద్.కు దీనికి పెద్ద భేదం లేదు.హిందూ అనేది ప్రాంతీయ నామంగా ప్రాచుర్యంలో ఉందనేది ఎరగనివారు దాన్ని మతపరమైనదిగా భావించే అవకాశం ఉంది అని.యువకుల్ని రాజకీయ కార్య చరణకు ప్రోత్సహించాల్సిన సంస్థ ఇచ్చే నినాదం స్పష్టంగా వినిపించాలి అని మిగిలిన రాజకీయవాదుల కు తమకు గల భేదాన్ని సూచించే విధంగా సూటిగా,వేడిగా ఉండాలి అలా రూపొందినది ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న నినాదం దేశవ్యాప్తంగా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న.వందేమాతరం నినాదం స్థానంలో.విప్లవం వర్ధిల్లాలి,ఇంక్విలాబ్ జిందాబాద్ అనే దాన్ని విస్తృతంగా వ్యాప్తిలోకి తెచ్చినవాడు కామ్రేడ్ భగత్ సింగ్.భగత్ సింగ్ తోటి కామ్రేడ్లు విప్లవాన్ని స్పష్టంగా నిర్వహించారు సామ్రాజవాదాన్ని భారతదేశం లో భూ ప్రపంచంలో లేకుండా చేయడం వారి విప్లవ లక్ష్యాలలో మొదటిది.శ్రమజీవుల రాజ్యం ఏర్పడి కార్మిక కర్షకుల పునాదిగా సోషలిజం.సామ్యవాద వ్యవస్థ నిర్మాణం కావాలని ఆశించిన సుందర స్వప్నికుడు.ఆశా జీవి భగత్ సింగ్.విప్లవం ద్వారానే దేశానికి స్వాతంత్రం సిద్ధిస్తుందని విప్లవకారుల విశ్వాసం నింపిన వ్యక్తి భగత్ సింగ్ నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఉద్యమాలలో ముందుకు పోవాలని మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పాల్వంచ డివిజన కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ పి వై ఎల్ నాయకులు కంగల వెంకటేష్,వాసం చిన్న గోగయ్య,కొమరం పరమేష్, మడకం నవీన్,తనం వేణు, కొండ్రు వెంకటేష్,యుకె నారాయణ మదివి విజేయ్, దేవ, తనం సిసింద్రీ, తనం రాజేష్ మరియు కొమరం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ తొలగింపు

- కబ్జాకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం



**ఖమ్మం రూరల్, నవభూమి, మార్చి 22:** స్థానిక ఏదులాపురం రెవిన్యూలోని సర్వేనెంబర్ 215 లో గల 363 గజాల ప్లాట్ ను కొంతమంది మట్టిపోసి, కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్లాట్ ఆక్రమించేందుకు ప్రయత్నం చేశారు. తమ ప్లాట్ కబ్జాకు గురవుతున్న విషయాన్ని గమనించిన ప్లాట్ యజమాని మెట్టు అరుణ ఈనెల 16వ తేదీన ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లో కబ్జా దారులపై ఫిర్యాదు చేశారు. దీంతో ఏదులాపురం గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులపై రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. రూరల్ పోలీసులు అట్టి ప్లాట్ ను సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించగా, శనివారం రెవిన్యూ అధికారులు సర్వే చేసి 215 లో మెట్టు అరుణకు మాత్రమే భూమి ఉందని, ఎవరికీ ఎటువంటి భూమి, హక్కు లేదని నిర్ధారణ చేసి రిపోర్ట్ అందజేశారు. ఫ్లాట్ లో అక్రమంగా పాతిన కర్రలను కబ్జాదారుల చేతనే తొలగించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా వేరే వాళ్ళ భూములను, ప్లాట్ లను ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని రెవిన్యూ అధికారులు కబ్జాదారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## యువ వికాసం పథకానికి రేషన్ కార్డు లింక్ తొలగించాలి: ఏఐవైఎఫ్



**జూలూరుపాడు,మార్చి 22 (నవభూమి ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం చేయటానికి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేయటానికి రేషన్ కార్డులు వుంటేనే అర్హత గా పరిగణించడం వలన అనేక మంది అర్హత కోల్పోతున్నారని ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి చాంద్ పాషా తీవ్రంగా విమర్శించారు.యువ వికాసం పథకానికి రేషన్ కార్డు లింక్ తొలగించాలని కోరుతూ శని వారం మండల అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి కి వినతి పత్రాన్ని సమర్పించారు.ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంగా నూతన రేషన్ కార్డులు మంజూరు చేయలేదని,15 నెలలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ప్రకటనలు తప్ప కార్డులు మంజూరీ లేదని తెలిపారు.తక్షణమే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.రేషన్ కార్డుల లో పేరు లేక పోవటం వలన అందివచ్చిన అవకాశం చేజారిపోతుందని ఆవేదన వ్యక్తంచేశారు. లేనియెడల రాజీవ్ యువ వికాసం కు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దరఖాస్తు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి పసుపులేటి వంశీ, చింటు, కొండ హనుమంతరావు, బబ్లు,అభి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం



**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 22:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు జమలాపురం గ్రామానికి చెందిన కేఎస్ఎస్ ప్రసాద్ శ్రీదేవి దంపతులు,కర్నాటి నాగభూషణ్ రెడ్డి అన్నపూర్ణ దంపతుల వితరణతో అన్నదానకార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్న దాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శని వారం దాతలసహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణరెడ్డి తెలిపారు.అన్నదానం చేయదలచిన వారు సేవాసమితికి తెలిపినట్లైతే వారి పేరు మీద అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవాసమితి అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్,ఉపాధ్యక్షు రాలు గిరిజ లక్ష్మి, సహాయ కార్యదర్శి చింత కిషోర్,కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ, మాజీఈవో అల్లూరి విష్ణు మూర్తి, గొల్లపూడి వెంకటేశ్వరరావు, చొప్పవరపు శ్రీనివాసరావు,కాకుమాను లీలాకృష్ణ, సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

## అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నిక

**పరిగి,మార్చి 22 ( నవభూమి )** అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దోమ మండలం అధ్యక్షులుగా నరసింహ యాదవ్, అధ్యక్షతన బడెంపల్లిలో యాదవ గ్రామం కమిటీ ఎన్నుకోవడం జరిగింది

# కొండలమ్మ దేవాలయ రహదారిని తారు రోడ్డు చేయండి



**గార్ల, నవభూమి, మార్చి 22:** గార్ల మండలం పినిరెడ్డిగూడెం గ్రామ సమీపంలోని కొండలమ్మ దేవాలయంలో ఉగాది పండుగను పురస్కరించుకొని జరిగే జాతరకు ముందే తారు రోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ మండల నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి డిమాండ్ చేశారు. పార్టీ గ్రామ శాఖ అధ్వర్యంలో శనివారం గ్రామస్థులతో కలిసి కొండలమ్మ దేవాలయం ఎదురుగా కంకర తేలిన రోడ్డు పై రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో శేరిపురం క్రాస్ రోడ్డు నుండి దేవాలయం వరకు 80 లక్షల రూపాయల వ్యయంతో బిటి రోడ్డు నిర్మాణం కు మాజీ ఎమ్మెల్యే హరిప్రియా అసెంబ్లీ ఎన్నికలకు ముందు శంకుస్థాపన చేసి సుమారుగా 15 నెలలు దాటిన తారు రోడ్డు నిర్మాణం చేపట్ట లేక పోయారన్నారు. గత్యంతరం లేక ఈ ప్రాంత ప్రజలు కంకర తేలిన రోడ్డు పై ప్రయాణం సాగిస్తూ నరకయాతన పడుతున్న పట్టించుకునే నాథుడే లేడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 28 నుండి ఉగాది సందర్భంగా అంగరంగ వైభవంగా కొండలమ్మ జాతర మూడు రోజుల పాటు జరగనున్నాయని, ఈ జాతరకు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లా ల నుండి వేలాదిమంది భక్తులు తరలి వస్తారని స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి జాతరకు ముందే భక్తులకు,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, గోపాలపురం నుండి పినిరెడ్డిగూడెం మీదుగా బాలాజీ తండ వరకు శిధిలావమైన రోడ్డు కు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో శాఖ కార్యదర్శి వంగూరి కొండయ్య, మాజీ ఎంపిటీసి వి.పద్మ,సభ్యులు కె.బాల,వి.వీరభద్రం, సిపియం శ్రేణులు వి.సురేష్,ఆరోగ్యం, మంగమ్మ, ఝాన్సీ, నాగమణి, సరోజన,సాయి,గ్రామ పెద్దలు యం. వెంకటరెడ్డి,బ్రహ్మా చారి,వీరేశం,సమీప ప్రాంతాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు

# నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఛలో ఢిల్లీ




**చర్ల మార్చి 22 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో సిపిఐ పార్టీ సభ్యుల మండల సమావేశంలో మార్చి 28న జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదంచేయండిభవన నిర్మాణ కార్మికులకు జిల్లా అధ్యక్షుడు వేర్పుల మల్లికార్జున్ పిలుపు చర్ల శనివారం ఉదయం స్థానిక సిపిఐ కార్యాలయంలో గుంజి మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ముఖ్య కార్యకర్తల సమావేశం లొ అయన మాట్లాడుతు సంక్షేమ బోర్డు పథకాల లబ్ది దారులకు థంబ్ సిస్టమ్ రద్దు చేసి దేశవ్యాప్తంగా ఒకే విధానం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు వివాహ కానుక ప్రసూతి సహాయం 1లక్ష రూపాయలకు పెంచాలని సహజ మరణం కు ఇన్స్యూరెన్స్ 6లక్ష లకు పెంచాలని ప్రమాద మరణానికి 10 లక్ష లకు పెంచాలని సంక్షేమ బోర్డు నిధులు కార్మికుల సంక్షేమం కోసమే వినియోగించాలని ఆయన కోరారు కార్మికుల సంక్షమానికి మరిన్ని పథకాలను అమలు చేయాలని కోరారు ఈ సమస్య ల పరిష్కారానికి మార్చి 28 న పార్లమెంటు ముందు జంతర్ మంతర్ వద్ద జరిగె మహ ధర్నా లొ కర్మికుల పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశం లో యూనియన్ నాయకులుఅనిల్ రమణ మహేష్ రవి నాగేశ్వరావు తిరుపతి సత్యనారాయణ రాంబాబు రాజు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రింగ్ యూనిట్‌ని ప్రారంభించిన పీఓ బి రాహుల్



**భద్రాచలం మార్చి 22 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు గిరిజన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని స్వశక్తితో కుటీర పరిశ్రమ నెలకొల్పుకొని వారి కుటుంబాన్ని పోషించుకోవడమే కాక పదిమందికి ఉపాధి కల్పించడం సంతోషకరమని, అలాగే మార్కెట్ పరంగా వెసులుబాటు కల్పించుకొని ఆర్థికంగా లాభాల బాటలో నడవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శనివారం నాడు భద్రాచలం ఐటీడీఏ రోడ్డులోని సెంట్రింగ్ యూనిట్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగులైన గిరిజన యువతి, యువకులు 15 లక్షల సబ్సిడీతో 25 లక్షల ఖర్చుతో నిర్మాణం చేపట్టిన శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ బ్రిక్స్ యూనిట్ను గిరిజన యువతి యువకులు అందరూ కలిసికట్టుగా ఉండి చిన్న తరహా పరిశ్రమ నెలకొల్పుకొని జీవనోపాధి పెంపొందించుకోవడం చాలా అభినందించదగ్గ విషయమని అన్నారు. యూనిట్ కాస్ట్ మరియు ఇటుకల తయారీ మరియు మార్కెటింగ్ సౌకర్యం గురించి యూనిట్ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొంది జీవనాధారం పెంపొందించుకోవడానికి 25 లక్షల కాస్ట్ తో శ్రీ దుర్గా భవాని సెంట్రింగ్ యూనిట్ నెలకొల్పుకొని, తయారుచేసిన సిమెంట్ ఇటుకలను మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకొని అమ్మకాలు జరుపుకొని లబ్ధి పొందాలని అన్నారు. యూనిట్ ఏర్పాటుకు 25 లక్షలు యూనిట్ కాస్ట్ కాగా 15 లక్షలు సబ్సిడీ మరియు 2,50,000 బెనిఫిషర్ కంట్రిబ్యూషన్, బ్యాంకు రుణము 7,50,000 అందించడంతో యూనిట్ ఏర్పాటు చేసుకున్నామని యువతీ యువకులు తెలిపారు . నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని, ఇక్కడ తయారు చేస్తున్న ఇటుకలు మార్కెటింగ్ సౌకర్యం కల్పించుకోవడానికి కాంట్రాక్టర్స్ తాపీ మేస్త్రీలతో సత్సంబంధాలు పెట్టుకొని సకాలంలో వారికి ఇటుకలు సరఫరా చేయాలని, దీనికి కావలసిన ముడి సామాన్లు సరసమైన ధరలకు కొనుగోలు చేసి మన్నికైన ఇటుకలు తయారు చేయాలని అన్నారు. అలాగే బ్యాంకు ద్వారా తీసుకున్న రుణము ప్రతినెల సకాలంలో చెల్లిస్తే మరల యూనిట్ నడవడానికి అవసరానికి బ్యాంకు అధికారులు రుణాలు అందించడానికి మక్కువ చూపుతారని అన్నారు. అనంతరం సిమెంట్ ఇటుకలు తయారు చేసే మిషన్ మరియు సామాగ్రి పరిశీలించి, ఇటుకలు రవాణా చేసే వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏ టి డి ఓ అశోక్ కుమార్, జేడీఎం హరికృష్ణ, యూనిట్ సభ్యులు రాజు, వెంకటమ్మ, మహేశ్వరి, వెంకటమ్మ, నాగరాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి బాలుడు మృతి



**గార్ల, నవభూమి, మార్చి 22:** గార్ల మండలం పుమ్యా తండా గ్రామానికి చెందిన బానోతు సాయి కుమార్ (15) ప్రమాదవశాత్తు శనివారం ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం పాఠశాలలకు ఒక పూట సెలవులు కావడంతో సరదాగా ట్రాక్టర్ మీద కూర్చొని వెళ్ళుతున్న సమయంలో ఎగిరి ట్రాక్టర్ టైర్ కింద పడటం, అతనిపై నుండి వెళ్లింది. దీంతో గ్రామస్తులు హుటాహుటిన సాయి కుమార్‌ను గార్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యుడు హనుమంతరావు మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు సాయికుమార్ గార్ల ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. సాయి తండ్రి గత 3 సంవత్సరాల క్రితం మృతి చెందగా కుటుంబంతో పాటు గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రియాజ్ పాష తెలిపారు

# టీయుసిఐ కార్మిక నాయకుల ముందస్తు అరెస్ట్




**జూలురుపాడు,మార్చి 22 (నవభూమి ప్రతినిధి)** ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవో లను గెజిట్ చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద జరిగనున్న కార్మిక సంఘాల జేఏసీ ధర్నా కు వెళ్లకుండా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు ఏదులాపురం గోపాలరావు,కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్దులను ముందస్తుగా జూలూరుపాడు పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటన చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేయటానికి వెళుతున్న తమను అదుపు లోకి తీసుకోవటం అన్యామని ఆవేదన వ్యక్తంచేశారు. భారత రాజ్యాంగం ఇచ్చిన భావ ప్రకటన స్వేచ్చను హరించటమే నని విమర్శించారు. ప్రజాస్వామిక వాదులు ఇటువంటి ఘటనలు ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

# నిరుపేదలకు రంజాన్ కానుకల పంపిణీ

### గత పది సంవత్సరాలుగా సయ్యద్ ఇక్బాల్ అహ్మద్ వెయ్యి మంది లబ్ధిదారులకు పంపిణీ

**వికారాబాద్ మార్చి 22 నవభూమి ప్రతినిధి-** రంజాన్ మాసంలో ఎవరు నిరుపేదలు ఆకలితో అలమట్టినిచకుండా ఉండడానికి రంజాన్ మాసం పురస్కరించుకొని వికారాబాద్ నియోజకవర్గంలోని నిరుపేద ప్రజలకు 1000 నుండి 1500 మందికి రంజాన్ కానుకలు అందించారు శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని శివారెడ్డి పేట వార్డులో ఆయన నిరుపేదలకు ఆహార ధాన్యాలు డ్రై ఫ్రూట్స్ మంచి నూనె ఉప్పు పప్పు చక్కెర వంటి 16 రకాల వస్తువులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నేనొక్కడినే రంజాన్ పండుగ ప్రశాంతంగా జరుపుకుంటే బావుండదని భావించి తన వంతు సహాయంగా గత పది సంవత్సరాల నుండి ఈ సత్సంగం కొనసాగుతుందన్నారు నిరుపేద ప్రజల దీవెనలు ఆశీర్వాదాలు నన్ను ఇంతటి వాడిని చేశారని వచ్చే సంవత్సరం కూడా నిరుపేదల దీవెనలతో మరీ ఎక్కువ మందికి ఇచ్చే ప్రయత్నం చేస్తానని ఆయన తెలిపారు



# భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సందర్భంగా సెమినార్

- భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమాలు పోరాటాల్లోకి రావాలి
- డివైఎఫ్ఐ నాయకులు శరత్ బాబు






**భద్రాచలం మార్చి 22 నవభూమి ప్రతినిధి:** భారత స్వాతంత్ర సమరయోధుల్లోనూ విప్లవ సోషలిస్టులోనూ అగ్రశ్రేణికి చెందిన వారిలో భగత్ సింగ్ ఒకరు, భారత స్వతంత్ర సంగ్రామంలో వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలను మార్క్సిజాన్ని జోడించి విశ్లేషించిన మహ మేధావులను దేశం కోల్పోయిందని, మాజీ డివైఎఫ్ఐ భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బండారు శరత్ బాబు

ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు, సంద్ర భూపేందర్ అన్నారు. అనంతరం భద్రాచలం పట్టణంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన సెమినార్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు, బండారు శరత్ బాబు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, సంద్ర భూపేందర్ హాజరై తొలుత భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉద్దేశించి బండారు శరత్ బాబు మాట్లాడుతూ

విద్యార్థులకు విద్యా, ఉపాధి అవకాశాలు కల్పించవలసిన ప్రభుత్వాలు వాటి బాధ్యతనుండి తప్పుకొని మోసం చేస్తున్నాయని అన్నారు. 2014లో మోడీ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ గాలిలో కలిసిపోయిందని కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారనివారు అన్నారు. విద్యార్థి సమస్యల కోసం ఎస్ఎఫ్ఐ అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు మరింత పోరాటాలు చేయాలని భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవు లాంటి విప్లవ వీరుల త్యాగాలను గుర్తుపెట్టుకొని ముందుకు సాగాలని వారు కోరారు. సంద్ర భూపేందర్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి, పెట్టుబడుదారి విధానానికి, కులతత్వానికి, మతతత్వానికి వ్యతిరేకంగా పోరాడే భారత దేశ ప్రజలకు భగత్ సింగ్ నిరంతర పోరాట స్ఫూర్తిదాయకమని వారు అన్నారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారతదేశంలోని విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం( ఎన్ ఈ పి 2020) అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థులు యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి లోకం యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతికి విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాము , ప్రేమ్, సందీప్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వెంకటేశ్వరుని ముత్యాలకవచ అలంకారరూప దర్శనం






**ఎర్రుపాలెం, నవభూమి, మార్చి 22 :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారు శనివారం ముత్యాల కవచ అలంకారరూపంతో భక్తులకు దర్శన మిచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ముఖ్య అర్చకులు మురళీ మోహన్ శర్మల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతాలతో సర్వాంగభిషేకం నిర్వహించారు.స్వామివారికి అమ్మవార్ల కు నిత్యకళ్యాణంలో భాగంగా ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో కంకణాల ధారణ మాంగల్య ధారణ,తలంబ్రాలు వేడుక కల్యాణమును అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు భక్తీ భావాలను పంచింది. భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు.మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు. ఆలయానికి వచ్చినభక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.శ్రీరామనవమి సందర్భం గా శ్రీ విశ్వవాసునామ సంవత్సర వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రములు, వాల్ పోస్టర్స్ ను ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి,ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,సూపరింటెంట్ విజయ కుమారి,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30 వ తేది ఆది వారం నుండి ఏప్రిల్ ఆరో తేదీ ఆదివారం శ్రీరామనవమివరకుఆలయంలో శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాలుఘనంగా నిర్వహించ బడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు, సూపరింటెండెంట్ విజయకుమారి,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య,జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు విజయ కృష్ణ,సాయి అభిలాష్ శర్మ, అర్చకులు ఎం వెంకటరమణ,రాజీవ్ శర్మ,కే రామకృష్ణ శాస్త్రి,ఎం రఘురామకృష్ణ శాస్త్రి,ఆలయసిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పని ఓపెన్ ఫారం ఆడిట్

## అధికారులకు కార్మికుల పక్షాన వినతి పత్రాన్ని సమర్పించిన భక్తుల వెంకటేశ్వర్లు



**బూర్గంపాడు మార్చి 22 నవభూమి:** ఉపాధి పనిలో అవుక తవకలు జరిగాయని అన్నారు. వారి సమస్యల పైన జిల్లా అధికారులకు వినతి పత్రం అందించాం కొలతలు తెలంగాణ అవసరమైన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు భక్తులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొలతలు లేకుండా 300 రూపాయలు ఇవ్వాలని మంచినీళ్లు గడ్డ పలుగులు తట్టలు టెంట్లు ఆటో చార్జీలు ఇవన్నీ ఉపాధి కార్మికులకి కల్పించాలని అదే రకంగా ఫీల్డ్ అసిస్టెంట్ కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు రాకపోవడం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి పని భారాన్ని పెంచటం బూర్గంపాడు మండలంలో 18 పంచాయతీలు ఉంటే ఒక్కొక్కరికి రెండు గ్రామ పంచాయతీలు చూడాల్సిన అవసరం వచ్చింది మరోఒక్కరికి మూడు పంచాయతీలని కేటాయించడం వల్ల సరైన పద్ధతిలో సక్రమంగా ఉపాధి కార్మికులకు పని చూపించలేని పరిస్థితి కూలీ పడకపోవడం వల్ల ఉపాధి కూలీలు పనికి రాకపోవడం అనేక ఇబ్బందులకి ఉపాధి కార్మికులతో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు కూడా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని భవిష్యత్తులో పని భారాన్ని తగ్గించాలని ఫీల్డ్ అసిస్టెంట్ ని పెంచాలని ఒక గ్రామ పంచాయతీకి ఒక ఫీల్డ్ అసిస్టెంట్ ఉండాలని ఆ రకమైన చర్యలు అధికారులు తీసుకుంటారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపాడు మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, శంకర్, సుమలత, లింగయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ఇసుకను అందుబాటులోకి తేవాలని నిరసన

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు వినతి పత్రం



**భద్రాచలం మార్చి 22 నవభూమి ప్రతినిధి:** బిఆర్ఎస్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అవసరాలకు పేదలకు ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని. చెంతనే గోదావరి ఉన్న భద్రాచలం పట్టణ ప్రజలకు ఇసుక అందని ద్రాక్షగా తయారైందని పేద ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉందని చెబుతూనే అక్రమార్కులకు అండగా ఉంటుందని జిల్లాలో అక్రమంగా వాగులు గోదావరి నుండి ఇసుకను సరఫరా చేసుకుంటూ పేదలకు ఇవ్వకుండా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై సామాన్య మధ్యతరగతి ప్రజలు పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని. కనీసం ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్లు భవనాలకు కూడా ఇసుక అందించని దుర్మార్గ స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు..

ప్రత్యేక జీవో తీసుకువచ్చి భద్రాచలం పట్టణంలో పాటు గ్రామాల్లో స్థానిక అవసరాలకు పనులకు ఇసుక ఉచితంగా ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ సీనియర్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్, మండల పార్టీ కో.కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్, అంబటి కర్ర కృష్ణ, అయినాలా రామకృష్ణ, తాండ్ర ప్రసాద్, దానియేలు ప్రదీప్ కొల్లిపాక శివ, రావూరి రవి కిరణ్, ఇమంది నాగేశ్వరరావు, ప్రియాంక, రాహుల్, కుందూరు అప్పారావు తదితరులు ఉన్నారు

# కిడ్నీ వ్యాధిగ్రస్తునికి నేస్తం వెల్ఫేర్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

**బూర్గంపాడు మార్చి 22 నవభూమి:** బూర్గంపాడు మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాల్వంచ మండల పరిధిలో పాండురంగాపురం పంచాయతీ తవిశల గూడెం గ్రామానికి చెందిన అనసూరి పరంధామ చారి వయస్సు 43 సంవత్సరంకు రూ.8,000 ల అర్దిక సహాయం అందించడం జరిగింది. ఇతను వృత్తి రిత్యా కార్పెంటర్ గా పనిచేస్తున్నాడు.ఇతనికి భార్య చంద్రకళ, కుమారుడు నాగ ఉమామహేష్, కుమార్తె శృతివల్లి వున్నారు. ఇతను కష్టపడి పనిచేసిన కానీ వచ్చే సంపాదన పిల్లల చదువులు, కుటుంబ పోషణ కే భారంగా వుండేది.అలాంటి తరుణంలో 7 నెలల క్రితం పరంధామ చారి తీవ్రమైన అనారోగ్యంతో వుండగా ఖమ్మం లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకు వెళ్ళగా, అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు చేసి రెండు కిడ్నీలు పూర్తిగా పాడుయిపోయినవని చెప్పడం జరిగింది. అప్పటి నుండి పాల్వంచ లోని గవర్నమెంట్ ఆసుపత్రి నందు వారానికి రెండు సార్లు డయలసిస్ చేయిస్తున్నారు. తన అనారోగ్యం కారణంగా ఏ పని చేయక పోవడం తో పూట గడవని పరిస్థితుల్లో వున్నారు. ప్రస్తుతం కనీసం మందులు కొనడానికి కూడా ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది పడుతూ నేస్తం ట్రస్ట్ ని సంప్రదించడం జరిగింది.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి మాట్లాడుతూ చేయు చేయు కలుపుదాం, చేయూత నిద్దాం నినాదంతో సహాయం చేయాలనే సంకల్పం వున్నా వారందరం ఒక సమూహంలా ఒకే



వేదిక పైకి వచ్చి ట్రస్ట్ ను ఏర్పాటు చేసి గత 14 సంవత్సరాలుగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భవిష్యత్ లో కూడా పేద వారికి సహాయం చేయడమే నేస్తం ట్రస్ట్ లక్ష్యం అని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది. పరంధామ చారి పరిస్థితి తెలిసిన వెంటనే నేస్తం ట్రస్ట్ నుండి రూ.8,000ల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింతా అంకిరెడ్డి, గౌరవ సలహాదారులు సంకా సురేష్, సభ్యులు కైపు రమేష్ రెడ్డి, డి బాల నారాయణరెడ్డి, తవుడోజు నాగచారి పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను విడుదల చేయాలి

- గ్రామపంచాయతీ ఈవోకు వినతి పత్రం
- సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్





**భద్రాచలం మార్చి 22 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు చెల్లించని నేపథ్యంలో పట్టణంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఏజే రమేష్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు రాక అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఇచ్చే అరకొర జీతాలు కూడా సమయానికి రాకపోవడం వల్ల అనేక చోట్ల అప్పులు చేసి ఇప్పుడు అప్పులు కూడా పుట్టే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలపై అధికారులు ప్రభుత్వం జోక్యం చేసుకొని వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసినారు. అలాగే ఈ పెండింగ్ వేతనాలు విడుదల తోపాటు గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనం 26,000 ఇవ్వాలని వారికి పని భద్రత కల్పించాలని అర్హులైన వారందరికీ మంజూరు చేయాలని పెన్షన్లు మంజూరు చేయాలని ఏజె రమేష్ కోరారు. కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమం పథకాలన్నీ కూడా వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తారీఖున హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాని జయప్రదం చేయాలని రమేష్ పిలుపునిచ్చారు. ఈ వేతనాలు విడుదల చేయకపోతే ఏప్రిల్ 2వ తేదీ నుంచి అనివార్యంగా కార్మికులు సమ్మెలోకి వెళ్ళవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి వారి వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. .ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కాపుల రవి అధ్యక్షత వహించగా పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు, చందు, శ్రీనివాస్, చెన్నకేశవులు ,సాయి ,ప్రేమ్ కుమార్, లక్ష్మణ్ ,వరరాజు ,మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కత్తి శీను, ఆదినారాయణ ,కృష్ణ ,భాను ,విజయ ,పీ రమ్మ, అనసూయ, అనేకమంది కార్మికులు పాల్గొన్నారు

## మానవీయ దృక్పథంతో పనిచేసే అధికారి

# శిక్షణా సహాయ కలెక్టర్











